# ధర్మబోధిని

[బ్రాహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౧. | కాకినాడ:—శనివారము, ౮, జనవరి, ౧౯౨౧. 1921 | చందా సం॥ రు ౩.

సంచిక ౧. | | విడిసంచిక అ ౧.

ఓమ్.

భారతవిధాతా! పరమేశ్వరా! భరతఖండమును సముద్ధరింప గలవాడవు నీవు ఒక్కడవే. పలువిధములైన కడగండ్లకు లోనై నేడు మాదేశము మోక్షప్రాప్తికొఱకై ప్రయత్నించుచున్నది. దేశనాయకులెల్లరు ముక్తిమార్గాన్వేషణా తత్పరులై నాగపురమున చేరియుండిరి. భిన్నాభిప్రాయులై వాదోపవాదముల సలుపుచున్న యెల్లదేశభక్తుల ఆలోచనలను ఏకముఖము చేయుము. అధిష్ఠానదేవతవై సకలసభల యందును నీ అమోఘవాక్కును వినిపింపుము. దేశకల్యాణమునకై యెల్లరు శ్రద్ధతో పాటుపడునట్లు చేయుము. ధర్మారధనా పరాయణత్వమును, త్యాగశీలమును సకల భారతీయుల హృదయములలోను పురిగొల్పుము. ఆత్మ వినాశకరమై దేశాభివృద్ధిదాయకమైన స్వార్థప్రియత్వమును మా హృదయము నుండి పారద్రోలుము.

—

నీవు ప్రార్థనాశీలుడవె. అంతరాత్మయె నిన్ను నడిపించుచుండునని నమ్మువాడవె. బుద్ధిపూర్వకముగా అబద్ధమునకు గాని అన్యాయమునకు గాని ఒడిగట్టుకొనువాడవును గావు. అయినను అప్పుడప్పుడు పడిపోవుచుందువు. నీదౌర్బల్యమునకై నీదుష్టత్వమునకై అంతర్వాణియొక్క తీవ్రములయిన పోటులను పొందుచుందువు. ఈ పాపకళంకము నీఆత్మ నేల అంటియున్నదో, ఉచ్చతరావస్థలో సయితము "నేను అయోగ్యుడ" ననుభావము నిన్నేల దిగదీయుచున్నదో కుమారా! నాకు తెల్పుము. నీవు నాకు ప్రత్యుత్తర మీయజాలవేని నేనే నీకు జెప్పెద. సర్వశక్తిమంతుడైన ఆ సంరక్షకుని హస్తములలోనికి నీ మనస్సును నీవు అర్పింపలేదు. ఆయన మతమును నీవు అంగీకరింపను లేదు. ఆ అనంతుని అగోచరేచ్ఛను నీవు సవినయముగా మన్నింపను లేదు. ఈశ్వరోద్దేశము నీ ఉద్దేశము వంటిది గాదనియు, నీ యిచ్ఛవంటిది గాకపోవుటయే ఈశ్వరేచ్ఛయందలి విశేషత్వమనియు, ఆ సర్వశక్తిమంతుని శాసనములును విధానములును సుస్థిరములనియు, నిశ్చలములనియు కఠినములనియు నీవు సర్వదా యెఱుంగుము. ప్రేమ గలవాడును సదయహృదయుడు నయ్యును తన పవిత్రత చేతనే అతడు భీకరుడై అప్రతిహతమహిమాఢ్యుడై ప్రకాశించుచున్నాడు. అతడు నిర్వికల్పుడు. అతనియందు గల సమస్తమును అతడు గావించునది సకలమును నిశ్చలము—సత్యము—శాశ్వతము.

(ముజుందారు.)

—

క్రిందనుండువానికి, మహావృక్షము లత్యున్నతములుగాను, చిన్న మొలక లతి స్వల్పముగను గనుపించుచుండు, పర్వతశిఖరమందు నిలచినప్పుడు, అవన్నియు సమానముగా గాన్పించు విధమున, రాగాంధులైయుండు సంసారులకు కొందరు ఉత్తములుగను, కొందరధములుగను దోచుచుందురు. గాని, జ్ఞానులకు అందరు సర్వసమములుగనె తోచుచుందురు.

(రామకృష్ణ పరమహంస.)

—

# నవజీవనము.

తిరిగి మరియొక నూతన సంవత్సరము ప్రారంభించినది. పండ్రెండు మాసములక్రిందట ఇట్లే నూతన సంవత్సరమొకటి ప్రారంభమయినది. తిరిగి పండ్రెండు మాసములయినపిమ్మట మరియొక నూతన సంవత్సరము ప్రారంభించును. అంతియకాదు, ప్రతిదినమును ఒక్కొక్క నూతన సంవత్సరము ప్రారంభించుచునే యున్నది; ప్రతిసంవత్సరమును ఒక నూతన శతాబ్దము జననమొందుచునే యున్నది. కోట్లకొలది సంవత్సరముల క్రిందటినుండి నూతన సంవత్సరములు, నూతన శతాబ్దములు జననమొందుచున్నవి; కోట్లకొలది సంవత్సరములవరకు, అనంతకాలమువరకు, నూతన సంవత్సరములు, నూతన శతాబ్దములు జననమొందును. ప్రపంచము కోటి సంవత్సరములకు పూర్వము నవజీవనముతో నాట్యమాడుచుండెను; కోటిసంవత్సరముల తర్వాత నవజీవనముతో నాట్యమాడును. ప్రపంచము—ఈశ్వరునియొక్క ఈప్రపంచము—ఎల్లప్పుడును నూతన జీవనమునందు పొంగి పొరలి నాట్యమాడుచున్నది.

ప్రపంచముయొక్క చిరనూతన జీవనముయొక్క రహస్యమేమి? చలనము, అక్షయమగు చలనము, శాశ్వతమగు అనంతమగు సంచారము. తనచుట్టు భూమి ఎల్లప్పుడును విసుగు విరామములు లేక తిరుగుచున్నది. తర్వాత తన ఉనికికి, జీవనమునకు కారణమైనట్టి సూర్యునిచుట్టు అంతములేనట్టి సంచారము రాత్రియనక పగలనక భూమి నిరంతరము చేయుచున్నది. ఈద్వివిధచలనమునందే భూమియొక్క చిరనూతన జీవనముయొక్క రహస్యము ఇమిడియున్నది. ఏనిమిషమున ఈచలనము, ఈసంచారము ఆగిపోవునో ఆ నిమిషమున భూమియొక్క జీవనము పరిసమాప్తి పొందును. ఇట్లే భూమియును సూర్యుడును ఇతరగ్రహములతోపాటు ఒక మహత్తరమును అద్భుతమును అనంతమును దైవికము నగు యాత్రయందు నిరంతరము సంచారముచేయుచున్నవి. భూమియందుకాని, ఇతరగ్రహములందుకాని నిలకడ ఎక్కడను కానరాదు. అంతయును చలనము, సంచారము, చిరనూతన జీవనము.

ఈగోళముల పట్ల ఏది సత్యమో అది మానవుని యెడలను సత్యమే. మనుష్యుని ప్రాణమునకు కారణమును సాక్ష్యమును చలనము. ఏనిమిషమున హృదయాది అవయవములు అచలనావస్థను పొందునో, ఏనిమిషమున రక్తనాళములందు శోణితము సంచారము చేయుటమానునో ఆనిమిషము మానవుని జీవితముయొక్క చివర నిమిషము. స్థూల శరీరమునందు ఏది సత్యమో ఆత్మ శరీరమునందు కూడ అది సత్యము. ఆత్మయొక్క జీవనము సంచలనమునందు, సంచారమునందు కలదు. ఎప్పుడు సత్యానురక్తి జీవనము కోల్పోయి జడరూపము దాల్చునో, ఎప్పుడు ఆశ (Hope) ఆత్మయందు సంచరించుట మానివేయునో, ఎప్పుడు తనయందు దనకుగల గౌరవకారణమున తనచుట్టు తాను ప్రదక్షిణముచేయుట ఆత్మ మానివేయునో, ఎప్పుడు ఆత్మతోడి ఆత్మలతో తమ మతజీవనమునకు కేంద్రమగు దేవాలయముచుట్టు, గురుపీఠముచుట్టు ప్రదక్షిణచేయుట మానునో, ఎప్పుడు ప్రపంచమునందుగల వివిధదేవాలయములతో, వివిధ గురుపీఠములతో తాను భక్తి విశ్వాసములతో ఈశ్వరుని వైపునకు యాత్రసేయుట మానునో అప్పుడు ఆత్మ క్షీణించుటకు ప్రారంభించును. ఆత్మయొక్క అభివృద్ధి, జీవనము చలనమునందే కలవు. ఎక్కడ చలనము లేదో అక్కడ మృత్యువు నివసించును.

అచలనమునందు కొందరు గర్వింతురు. పది సంవత్సరములక్రింద ఎట్లుంటినో ఇప్పుడును అట్లే ఉన్నానని కొందరు చెప్పి గర్వించుచుండుట మనము దినదినమును చూచుచున్నాము. పాపము! తమ ఆత్మ క్షీణించుచున్నదని వారెరుగరు. దినదినమును సంవత్సర సంవత్సరమును స్థలమునుండి స్థలమునకు, భావమునుండి భావమునకు, సత్యమునుండి సత్యమునకు, భక్తినుండి భక్తికి, ప్రేమనుండి ప్రేమకు ఎవరు నిరంతర సంచారము చేయుచున్నారో వారే ఈశ్వరుని వైపునకు యాత్ర సలుపుచున్నారు.

సోదరా, మార్పు అనిన భయపడకుము, చలనమనిన సంచారమనిన జంకకుము. ఆధ్యాత్మిక జీవనము నిరంతరసంచారమని నమ్ముము. బుద్ధిమంతులు కూడ, విశ్వాసకులు కూడ అప్పుడప్పుడు “జీవితమునందు మాధుర్యములేదు. నామత జీవనమునందు అభివృద్ధి కానిపించదు. నా ప్రార్థనలు మృతప్రార్థనలుగ నున్నవి.” అని విలపించుట మనమెరుగుదుము. కారణమేమి? వారు అచలనావస్థను పొందిరి. వారు సంచారమును ముగించిరి. అందువలన జీవితమునందు చిరనూతనత్వమును కోల్పోయిరి. నూతనసత్యముల కనుగొననియెడల, నూతన పథముల త్రొక్కనియెడల, నూతన శిక్షల అవలంబింపనియెడల, నవజీవనము నీకు

ఎట్లు లభించును? సోదరా, నూతన దినముతోపాటు, నూతనవత్సరముతోపాటు నూతన మార్గములద్వారా నూతన సంచారములు చేసి నవజీవనమును పొందుము.

బ్రాహ్మసమాజమున చాలసంవత్సరములనుండి ప్రార్థనల సలుపు సోదరా! బ్రాహ్మసమాజము క్రొత్త పద్ధతుల నవలంబించుచున్నది, రామమోహనుని బ్రాహ్మసమాజము నేడు గుర్తించుటకు వీలులేకుండ చేయబడినదని మొరబెట్టకుము. నీవు పసిబిడ్డగనుండ చూచినవా రెవరు నేడు పెద్దమీసములతో నవనవలాడు నిన్ను చూచి గుర్తింపగలరు? బ్రాహ్మధర్మబీజమునందు నీకు విశ్వాసము కలదనియు, అందు ఈక్రొత్త మార్పులు తెలుపబడలేదనియు సమర్థింప ప్రయత్నింపకుము. వృక్షముయొక్క కొమ్మలు, ఆకులు, పుష్పములు, ఫలములు బీజమునందు తోలు కంటికి కాన్పించునా? సోదరా, పూర్వ మెట్లుంటివో అట్లే యిప్పుడును నీవుండినయెడల ఇప్పుడు నీవు జీవించుటలో అర్థమేమి? ఫలమేమి? భయపడకుము బ్రాహ్మసమాజముయొక్క నూతన స్వరూపమును చూచి. నీవు దేనిని బీజస్వరూపమున చూచితివో అదియే యిప్పుడు మహా వృక్షమై అనేకులకు శాంతిని శరణ్యమును ప్రసాదించుచున్నది. నీవుమాత్రము బీజముతో తృప్తిపొంది యుందువా? ఈమహావృక్షముయొక్క నీడ ఎంతహాయిగనున్నది? ఈమహావృక్షముయొక్క పుష్పములును ఫలములును నీకొరకై పరమేశ్వరునిచే ప్రసాదింపబడినవి. రమ్ము సోదరా, రమ్ము. బ్రాహ్మధర్మమును సంపూర్ణముగ అవలంబింపుము. బ్రాహ్మసమాజమున చేరి చిరనూతన జీవనమును పొందుము.

బ్రాహ్మసమాజమున చేరిన సోదరా, బ్రాహ్మధర్మప్రతిజ్ఞను తీసికొనిన సోదరా! బ్రాహ్మసమాజమున చేరితినికదా యని సంతసించి యూరుకొనకుము. జందెములు త్రెంపివేసినంతమాత్రమున, పౌరోహితులకు సేవచేయనంత మాత్రమున, బ్రాహ్మసమాజమునను ప్లాటుఫారముల మీదను ప్రార్థనల సలిపినంతమాత్రమున బ్రాహ్మధర్మమును పూర్తిగ అవలంబించితినని భ్రమపడకుము. కులద్వేషము, అసహ్యము, ధనాకాంక్ష, ఘనాపేక్ష, ఓర్వలేనితనము, పిరికితనము, కోపము, దురాశ మొదలగు కారుమేఘములు నీహృదయాకాశమున చేరి ఈశ్వరభానుని ప్రకాశము మరుగుపరచుచుండ నీకు తృప్తి యెక్కడిది? సర్వమానవులు నీసోదరులని యథార్థముగ నీవు గుర్తించితివా? ఈశ్వరునిప్రేమవాహిని నీయాత్మయందు ప్రవహించుచున్నదా? నూతన సత్యములకొరకు నిరంతరకృషి సలుపుచుంటివా? దినదినమును నీవు పెరుగుచుంటివా? నీ జీవితము చిరనూతనశోభతో ప్రకాశించుచున్నదా? బ్రాహ్మధర్మము దినదినమును నూతనమార్గముల త్రొక్కుచు నూతన సాధనలను అవలంబించుచు, నూతన సత్యముల కనుగొనుచు, నూతన యాత్రల సలుపుచు నవజీవనమును అనుభవించుచున్నది. నీవును విసుగు పొందక, నిరాశ చెందక విశ్వాసముతో అనంతయాత్రయందు బ్రాహ్మసమాజమున నడువుము. ఈనూతన వత్సరారంభమున నూతన హృదయముతో, నూతనభక్తితో, నూతనసేవతో, నూతనసాధనలతో, నవజీవనము బడసి జీవనవల్లభుని ఆరాధించి, పొంది, ధన్యతగాంచుము.

బాహుకుడు.

# ధర్మసాధనీపత్రిక.

—:o:o—

## లెక్కలు.

(29-5-20 తేది మొదలు 31-12-20 తేది వరకు)

### జమ.

| | | | | |
|---|---|---|---|---|
| ఇదివరకున్న నిలువ | రు. | 1 | 10 | 1 |
| చందాల వలన వచ్చినది | | 669 | 15 | 0 |
| ప్రకటనల వలన వచ్చినది | | 99 | 14 | 0 |
| బదులు పుచ్చుకొనినది | | 20 | 0 | 0 |
| | రు. | 791 | 7 | 1 |

### ఖర్చు.

| | | | | |
|---|---|---|---|---|
| కాగితము | రు. | 360 | 13 | 9 |
| పోస్టేజి | | 260 | 11 | 0 |
| అచ్చు | | 120 | 0 | 0 |
| ఇంటి అద్దె | | 27 | 0 | 0 |
| నౌకరు | | 12 | 0 | 0 |
| చిల్లర ఖర్చు | | 7 | 13 | 4 |
| | రు. | 788 | 6 | 1 |
| నిలువ. | రు. | 3 | 1 | 0 |

అచ్చునకు 192 రూపాయలు ఇంకను ఇయ్యవలసియున్నది. అవి అట్లుండ 20 రూపాయలు అప్పు చేయుట కూడ తటస్థించినది. పత్రిక ఆర్థికస్థితి ఏమియు బాగుండలేదు. చందా నెక్కువచేయుట యుచితమని తలంపము. ఒక కాగితము తగ్గించుట అనివార్యము యగునని స్పష్టము. రెండు కాగితములె ఇకముందును వాడుదుము గాన, కొంతఖర్చు తగ్గగలదు. మిత్రులు, కొంతమంది క్రొత్త చందాదారులను గూడ చేర్పించినచో, ఈ సంవత్సరమునందు పత్రిక యెక్కువ సుకరముగ నడువగలదు. కాన క్రొత్త చందాదారులను చేర్పింప వేరువేరు ప్రాంతములలోనున్న అభిమానులెల్లరును వేడుచున్నాము.

సత్యమేవ జయతే

ధర్మసాధని

శనివారము, ౮, జనవరి, ౧౯౨౦.

## మహాత్ముని శక్తి.

—:o:—

నాగపురమున ఈతూరి కాంగ్రెసు సమావేశమయ్యెను. సభావృత్తాంతమంతయు అందరికి తెలిసినది. దేశముయొక్క అన్నివైపులనుండి వేనవేలు జనులు మూగిరనియు, వారి యుత్సాహమునకు మేర లేకయుండెననియు, గాంధి మహాత్ముని మాట పూర్ణవిశ్వాసముతో శిరసావహింపబడె ననియు వినియున్నాము. గాంధి మహాత్మునికంటె నెక్కువ పాండిత్యము గలవారు, ఎక్కువ వాగ్ధోరణి యున్నవారు, దేశములో ఎందరో గలరు. ఇతరు లెంత నేర్పుతో, ఎంతగంభీరముగ తమ యభిప్రాయములు వెలిబుచ్చుచున్నను, జనులు వారి ననుసరింపక గాంధి మహాత్ముని అనుసరించుటకు కారణ మేమి? గాంధి మహాత్ముని అభిప్రాయములందు కొన్నిలోటులుండవచ్చును, ఇతరులు చెప్పునవె కొన్ని సంపూర్ణ సత్యములై యుండవచ్చును. కాని జనులు మహాత్ముని అడుగుజాడల నడచుట కుద్యుక్తులగుచున్నారు. మహాత్ముని శక్తి యెంత గలదు?

చదువుకొనినవారో కొంతమంది సంవత్సరమున కొకపర్యాయము సెలవదినములలో దేశములోనున్న నాలుగు ముఖ్యపట్టణములు చూచినట్లుండు ననుకొనుచు కాంగ్రెసునకు వెళ్ళుట మన మింతవరకెరుగుదుము. ఇప్పుడు అట్లుగాదు. వర్తకులు, కార్మికులు, సామాన్యప్రజలు సమావేశమగుచున్నారు. చదువుకొనినవారు కొలదిమంది. వారిలో దూరపట్టణములకు ప్రయాణము చేయగలిగినవారు మఱింత తక్కువమంది యుండెదరు. సభకు వచ్చువారి సంఖ్య పూర్వము కంటె నిప్పుడు యధికమగుటకు కారణము కాంగ్రెసు జనసామాన్యము యొక్క హృదయమాకర్షించుటయే. గాంధి మహాత్ముడు విద్యాధికులు కాని జనుల దృష్టిని కాంగ్రెసు వైపునకు మరలింపగలుగుటకు హేతువేమి?

దేశాభివృద్ధికై ధనము వెచ్చించుట, స్వసుఖము విడనాడుట యాదినములలో రాను రాను సామాన్యమగుచున్నది. ఏ కొలదిమందియొ పూర్వము త్యాగశీలురై యుండిరి. కాని జనులలో మొత్తము మీద త్యాగమునకై యుత్సాహము లేకుండెను. దేశోపకారకరములగు కార్యములకు భూరిదానములు చేయువారి పేరులను, జీవితముల నర్పించు స్వార్థత్యాగుల పేరులను చాల ఇప్పుడు వినుచున్నాము. ఈదానములతోనే, ఈత్యాగముతోనే దేశము ఔన్నత్యము బడయునని తలంచుట భ్రమయె. కాని యీరగులుచున్న యుత్సాహాగ్ని ప్రజ్వలించి దేశమంతటను వ్యాపించునని నమ్మదగియున్నది. సాహసమును త్యాగమును పురిగొల్పునది మహాత్మ గాంధియం దేమి కలదు?

రాజకీయ జీవనమనగా తంత్రము, కుట్ర, దౌర్జన్యము, రక్తపాతము అని పూర్వము సామాన్యముగా తలంపబడుచుండెను. ధర్మమునకు, సత్యమునకు రాజకీయాందోళనమునందు స్థానమే లేనటుల, అందు పాటుపడువారు పలువురు చరించుచుండిరి. ఇప్పుడు ఆ ధోరణి పోవుచున్నది. రాజకీయ కార్యములు సత్యము ననుసరించి ధర్మము ననుసరించి నడపబడవలెనను దృఢసంకల్పము పెంపొందుచున్నది. అభిప్రాయములు కల్ల, కపటము లేకుండ బాహాటముగ చెప్పబడుచున్నవి. రివాల్వరులు, బాంబులు వదలివేయబడి సాత్విక నిరోధము చూపబడుచున్నది. 'సంఘ సంస్కరణముతో మాకు సంబంధము లేదు, వర్ణభేదము మొదలగు సాంఘిక సమస్యల నెత్తి రాజకీయజీవనమున కలతలు తెచ్చిపెట్టవద్దు' అని రాజకీయ సంస్కర్తలు చెప్పుట సామాన్యమైయుండెను. ఈరోజులలో అది మారినది. మహమ్మదీయులను, బ్రాహ్మణేతరులను మన సోదరులవలె చూచుకొనినె గాని, నిమ్నజాతుల నుద్ధరించినె గాని, దేశమునకు మోక్షము లేదు అని బాగుగ నమ్మబడుచున్నది. సంఘసంస్కరణోద్యమములలో కార్యదీక్ష వహించి పాటుపడుటకు రాజకీయ సంస్కర్తలును పూనుచున్నారు. రాజకీయజీవనము ఈతీరున ధర్మముపై, సత్యముపై ప్రతిష్ఠించుటకు, సాంఘికజీవనముతో సంబంధము కల్పించుటకు గాంధి మహాత్ము డెట్లు సమర్థుడయ్యెను?

గాంధి మహాత్ముఁడు, గాంధిమహాత్ముఁడు అని మనము పలుమారు అనుచున్నాము. ఆతఁడు మహాత్ముఁడగుటచేతనె అంతశ్శక్తి వంతుఁడయ్యెను. ఆతనితో మనము పూర్ణముగ నేకీభవించినను, ఏకీభవింపకున్నను, ఆతఁడు మహాత్ముఁడనిమాత్రము అంగీకరింపక తప్పదు. ఆతనియందు శరీరశక్తి కాన్పింపదు; కాని ఆతని ఆత్మబలము అద్భుతముగ అందరికి గోచరమగును. ఎంతటి సమభావము, ఎంతటి శాంతశీలము, ఎంతటి స్వార్థత్యాగము, ఆతని జీవనమున ప్రకాశించుచున్నవి. ధర్మము 'మఘువు' అని చెప్పబడెను గదా? ధర్మాత్ముఁడు జనులనాకర్షించుటయందు, సమద్యములకు పురికొల్పుటయందు, ఏమిఆశ్చర్యము గలదు?

ఆత్మశక్తిని గూర్చి మహాత్మగారె ఇట్లు నాటిసభయందు "అది ఒకరిసొత్తుకాదు. అది సన్యాసులకును మహాత్ములకును మాత్రమె సాధ్యమనుకొనుట అజ్ఞానము. స్త్రీయైన పురుషుడైన ప్రతిమానవవ్యక్తికిని అది సులభసాధ్యము." అని నుడివిరి. భారతీయులు ఆత్మశక్తియందు దినదినాభివృద్ధి గాంచి సర్వశుభముల బడయుదురు గాక ?

—

# రజస్వలా వివాహము.

—:o:—

గోదావరి పత్రికకు ఒక విలేఖకుడు వ్రాసిన యీక్రింది వృత్తాంతము సంతోషముతో నీక్రింద బొందుపరచుచున్నాము :—

"మాపట్టణమున సుప్రసిద్ధులగు, మ॥ రా॥ శ్రీ దామెర్ల వెంకటరమణారావు పంతులుగారు తమ కొమార్తెయగు ఉపనిషద్దేవిని విశాఖపట్టణ వాస్తవ్యులగు మ॥రా॥శ్రీ మల్లిమడుగుల బంగారయ్యపంతులు బి. ఎ. బి. ఎల్ గారి కొమారుడు కోదండరామస్వామిగారికి యిచ్చి గతవారములో వివాహముచేసిరి.

పెండ్లికుమార్తె ౪వ ఫారము చదువుచున్నది. వయస్సు ౧౫ సంవత్సరములు. పెండ్లికొమారుని వయస్సు ౨౧ సంవత్సరములు. ఎం. ఎ తరగతిలో చదువుచున్నాడు.

వివాహము వేదవిహితముగ సనాతన ధర్మపద్ధతిని అయిదురోజులు జరిగినది. బంధుమిత్రులనేకులు మాత్రమే గాక ఉభయపక్షముల పురోహితులు వేదవిదులగు సదస్యులును కూడ వచ్చి వధూవరుల నాశీర్వదించి భోజనాది సత్కారంబులు గైకొని యుండిరి. వివాహము మిక్కిలి జయప్రదముగా జరిగెను. వేయి ఉపన్యాసములకన్న కార్యశూరులు గావించు నిట్టియొక్కొక్క కార్యమువల్ల సంఘమున కెక్కువ మేలు గలుగుచుండును. ఈవివాహ మీవిధముగ జయప్రదముగా కొనసాగి మార్గదర్శకమై యుండి ముందు మన సంఘమున నిట్టి ప్రౌఢవివాహము లనేకములు నిర్భయముగా నొనర్పబడుగాక యని సంఘమును హెచ్చరించుచున్నాను."

—

# ద్వితీయ ఆదిమాంధ్ర మహాసభ.

—o::o—

ఒకటవ మనవి.

ఆన ౧౯౧౩ వ నవంబరు ౮ వ తేదీని ప్రథమ ఆదిమాంధ్ర మహాసభ శ్రీయుత మ॥ భాగ్యరెడ్డి వర్మగారి అధ్యక్షతక్రింద జయప్రదముగా జరిగి అప్పుడు మన దేశమునకు రానుండిన ఇండియా మంత్రి మాంటెగు గారికి మహాసభ తరఫున రాయబారము గైకొనుట కొఱకు నివేదిక పంపబడెను. కాని అప్పుడు చెన్నపురిలో ప్రబలముగ నుద్భవించుచుండిన రాజకీయపు కక్షలలోని కొందరి అక్రమపు ప్రయత్నములవల్ల అది నిరాకరింపబడెను. అట్లు కొంత నిరుత్సాహము గల్గినను సభ యైన పిదప పలుచోట్ల తాలూకా సభలును, మండలి సభలును జరుపుటయును, ఆదిమాంధ్రులలో చాలవరకు ఉద్బోధము గల్గుటయు తమ స్వత్వములను సాధించుకొనుటకు ప్రయత్నించుటయు, యితరజాతులును వీరియెడ తాము నిర్వర్తింపవలసిన విధిని గ్రహించి అంతకు పూర్వము సామాన్యముగానున్న క్రిగంటిచూపుతో కూడిన ధృక్పథము మారుటయు మొదలగు సత్ఫలములు చేకూరుటకు ప్రథమసభ ఆదర్శకమయ్యెను. ద్వితీయసభ మరుసటి సంవత్సరము రాజమహేంద్రవరమున జరుగునని ఆశ కలిగియుంటిమి. కాని అక్కడి ప్రముఖులు వలయునంత కార్యోత్సాహము కనబరుపక పోవుటవల్ల అయ్యది సమకూడలేదు. ప్రథమసభ విశాల పంచమోద్యమమునకు ఆరంభమగుటవల్లను ఉద్యమస్వభావమును, సభావసరమును దేశమంతకు బోధపర్చుట ఆవశ్యకమవుటచేతను ఉద్యమము ఆంధ్రదేశమున కంతకును వ్యాప్తము నొందునటుల ఆంధ్రదేశ సభగా బంపియుండుటచేతను ఆసభకు సుమారు వెయ్యి రూపాయిలు వ్యయమయ్యెను. సుమారు ఒక్క నూరు రూపాయిలకంటె దేశ ప్రముఖుల వద్దనుంచి యెక్కువ సహాయము రాకపోవుటచేత సభాభారమంతయు మాలో యేయొక్కరో వహింపవలసివచ్చెను. ఇప్పుడు సంకల్పించునది ద్వితీయ సభ యగుటచేతను యినివరకే సభావసరమును, ఉద్యమ స్వభావమును, దేశజులకు బాగుగ తెలిసియుండుటచేతను వెనుకటంత యేమి అవసరములేకపోయినను అధమము యే యారువందలు రూపాయిలైనను సభ కొనసాగుటకు కావలసియుండును. అదిమాంధ్రులు కడు బీదలగుటచేత సభకు రానుపోను ఖర్చులు భరించుటకు చాలమంది అసమర్థులు. అందుచేత ప్రథమసభకు వచ్చిన ప్రతినిధులకు రానుపోను రైలుఖర్చులు కూడ యివ్వవలసివచ్చెను. మ॥ రా॥ రా॥ శ్రీ గాడె రామారావు పంతులు గారు, వెలిదండ్ల శ్రీనివాసరావు పంతులు గారు, భూపతిరాజా వెంకటపతిరాజుగారు, ఓరుగంటి వెంకటరంగయ్యగారు కడప నివాసులు మొదలగు అనేక మండల ప్రముఖులు అచ్చటచ్చట నుంచి ప్రతినిధులకు ప్రయాణపు ఖర్చులిచ్చి పంపి సభాజయమునకు తోడ్పడినందుకు వారి కత్యంత కృతజ్ఞులము.

శ్రీయుత గోఖ్లే, ఆండ్రూస్ గార్లును, శ్రీ గాంధిమహాత్ము లును వాకుచ్చినట్లు "హిందూ దేశములో ఆరుకోట్ల ప్రజలను బానిసలును, అస్పృశ్యులనుగ చేసిన పాపఫలమే హిందూ దేశము ప్రపంచ సభ్యతలో తన యున్నతస్థానము కోలుపోయి నాగరిక ప్రపంచములో అస్పృశ్యముగను, హీనముగను యెంచబడుచున్నది." శ్రీ పవిత్ర భారతమాతయొక్క నిర్మలముఖ బింబమునకు గల యీ కళంకము బాపుట ప్రతి భారతీయునకును విధ్యుక్తమని చెప్ప సాహసించుచున్నాము. దేశములో నైదవవంతు ప్రజలకు అక్రమముగ ప్రాప్తించిన మనోకంటకము పోయి యితరప్రజలు తమయొక్క నిరంతరార్థిక సాంఘిక బానిసత్వమునకు కారకులగుచున్నారను కంటకభావము తొలగి యితర సంఘములయెడ అసూయయు, అరాజకమును ప్రబలక వారితో ఆనుకూల్యమును, సౌభ్రాతృత్వమును పొసగి సాంఘిక, ఆర్థిక, రాజకీయ కల్లోలములచే విచ్ఛిన్నమగు పాశ్చాత్య దేశములవలె గాక సనాతన భరతఖండము నిరంతర శాంతి, సౌభాగ్య, ఆనందములకు నిలయము కావలెనని కోరు దేశభక్తు లందరును మా యీ ద్వితీయ సమావేశమునకు సామాన్యముగ ఉద్యమమునకును, ద్రవ్యసహాయము చేతను, తదితర విధములను తోడ్పడి మాయల్ప ప్రయత్నమును ప్రోత్సాహ బఱతురు గాక యని శ్రీ పరమేశ్వరుని సదా ప్రార్థించుచున్నాము.

## భారతనీతి.

—o::o—

[శ్రీమతి తల్లాప్రగడ విశ్వసుందరమ్మగారు.]

ఆ॥ "చంపదగిన యట్టి శత్రువు తనచేత, జిక్కె నేని గీడు సేయరాదు। పొసగ మేలు చేసి పొమ్మనుటే చాలు;"

తొల్లి దుర్యోధనుడు శకుని సహాయమున కపట ద్యూతమునందు పాండునందనుల సకలసంపదల, రాజ్యమును, సర్వమును హరించి కట్టుబట్టలతో ఘోరారణ్యములకు వెడలనడపి, సంతోషమున సకలభాగ్యముల ననుభవించుచు, రాజాధిరాజై యుండె. అట్టియెడ నొకదినమున కర్ణుడు "కౌరవరాజా! నీవు నీదాయాదుల రాజ్యమునంతయు గ్రహించి మహావిభవముతో లోకుల మన్ననల బడసి యున్నవాడవు. ఈసమయమున మన మందరము గలసి సంరంభమున ద్వైతవనంబున కొకపరి నేగి పాండవులను, వారి భార్య ద్రౌపదిని ఖిన్నత నొందజేయుదము. భాగ్యమున్నందులకు మిత్రులను సంతసమును, శత్రులను బరిభవమును జేయుటయే గదా ఫలితము" అని బోధింప కౌరవరాజు సంతసించి "యిందులకు నాతండ్రి యొప్పుకొనిన బాగుండున"నియెను.

అప్పుడు శకుని మొదలగు వారందరు జేరి యొక్క యుపాయము నాలోచించిరి. అంత రాధేయుండు దాంబికేయునిదరిజేరి సవినయంబున నిట్టులనియెను. "రాజా! ద్వైతవనంబున మన గోగణము లున్నవి గదా, అవి దుష్టమృగములచే బీడింపబడుచుండిన ట్లు దెలియవచ్చె. అదిగాక మాకందరకు వేటాడ నుత్సాహముగా నున్నది. కాన, మేము ఘోషయాత్ర వెడలుట కనుజ్ఞ నీయగోరెదము" న, దానికా వృద్ధరాజిట్లనియె. "ద్వైతవనమున బాండవేయులు దపోనిష్ఠనున్నవారు. మీరక్కడ కేగినపు డక్రమమున వారికి గీడు సేయ నెంచిన నదియే మీనాశ కారణమగును. అందున, జాగ్రత. వెడలిరండని" యనుమతి నిచ్చెను. దానికి రారాజుబ్బి యఖండ వైభవోపేతుడై, యామరునాడు ద్వైతవనంబున కేగెను,

అట్లు ద్వైతవనంబున కేగి యొక మైదానంబున గుడారంబుల నిర్మించి విడిసిరి. తన్ను దర్శింపవచ్చిన గోపాలుర సహాయమున ధేనువుల బరీక్షించి వాని దేహదార్ఢ్యమునకు సంతసించి గోపాలురకు బహుమతుల నొసంగి, కొంతకాలము మృగయావినోదమున గడపి పిమ్మట ప్రియభామినీ సమేతుడై ఫలభరితములైన వృక్షముల నీడ విహరించుచు జలాశయంబులదరి నిర్మలవాయువుల ననుభవించుచు మెల్లమెల్లగా ధర్మజు నాశ్రమసమీపమున నున్న పద్మాకరముం దరిసి యచ్చో క్రీడాగృహంబుల నిర్మింప నిజసేవకుల కాజ్ఞ నియ్య వారు దానిననుసరించిరి. అంతట నాసరోవర రక్షకులైన గంధర్వులు "ఇది మారాజైన చిత్రసేనునిది. మీ రచ్చోటి నుండి మరలుడ"న వారా సమాచారము దమరాజునకు దెల్పిరి. అందులకు దుర్యోధనుడు గర్వోపేతుడై వారిని ధిక్కరించెను. దానికై గంధర్వులు కినిసి చిత్రసేనుని యనుజ్ఞపై దుర్యోధనాదులపై యుద్ధమునకు గడంగిరి. ఆసమయమున నిరుతెగలకును సంకుల సమరము జరిగి కౌరవపక్షమువారోడ, శూరులందరును సిగ్గువీడి పర్వెడ దొడంగిరి. రారాజును సపరివారముగ గంధర్వులు బంధించిరి. వారి స్త్రీజనమును గూడ నట్లే జేసి బలాత్కారమున జెరగొనిపోవనుండిరి.

వారికి జిక్కక మిగిలిన భటులు పరుగు పరుగున ధర్మజుకడ కేగి యాతని శరణుజొచ్చి "మీ సోదరుడగు కౌరవపతి భార్యాసమేతుడై గంధర్వులకు జిక్కె. వారినెల్లైన రక్షింపుమని" వేడుకొనిరి. ఈమాట లాలకించి పవనాత్మజుడు రోషకలిషితుడై "ఆ దుష్టునకు మనము చేయదగిన శిక్ష నా గంధర్వులే యాచరించిర"ని క్రోధంబుప్పతిల బల్కెను. అట్టియెడ ధర్మజుడు తమ్ముని వారించి "మనకు బెదతండ్రి కొమారుడైన కురురాజు భార్యాసమేతుడై చెర నున్నపుడు విడిపింపకుండుట యధర్మము. శరణుజొచ్చిన యెడ శత్రువైనను రక్షించుట రాజనీతి, కావున మీరు సత్వరంబుగ నేగి వారికి సాయము జేయుడ"ని సద్భావమున బల్కె. అన్న యానతి ద్రోయలేక వారట్లే యేగి గంధర్వులతోడ బోరి, దుర్యోధనాదుల విడిపించి, గంధర్వాధీశుని గూడ వెంట నిడుకొని, తమ యన్న పాదములకు మ్రొక్కిరి. అంత ధర్మజుడు చిత్రసేనుని సన్మానించి యతని యనుమతిని ధృతరాష్ట్రసూనుని, సపరివార సమేతముగా బంధవిముక్తుల జేయించెను. తదనంతరము ధర్మజుడు దుర్యోధనుని కిట్టులు బుద్ధిగరపెను.

"ఎన్నడు నిట్టి సాహసము లింక నొనర్పకుమయ్య దుర్దముండన్నన సాహసక్రియల యందు గడంగి నశించు గావునన్
గ్రన్నన దమ్ములన్ దొరల గాంతల గైకొని పొమ్ము వీటికిన్
సన్నుత దీనికొండొక విషాదము బొందకు మీ మనంబునన్."

అంత, దుర్యోధనుడు దీనాననుండై ధర్మనందనుని వీడ్కొని తన నెలవునకుం జనియె. ధర్మరాజు ధర్మమునకును, నాతని తమ్ముల భక్తికిని, యింతదనుక, సర్వజనంబులును సన్నుతింతురు. మన మట్లు సన్నుతించుటయే గాక నాచరించుట నాయభీష్టము.

---

## The Dharma Sadhani Press,

COCANADA.

*All Kinds of Job work*
*in*
**English & Telugu**
*Promptly and Neatly*
*executed.*

---

**CHEAPEST HOUSE**
**For School Books and Stationery etc.,**

# READY FOR SALE.

**S. S. L. C. Public Examination 1921.**

(1) Selections in English Prose & Poetry FOR DETAILED STUDY Complete Book Price Rs. 0-10-0.

(2) S, S. L. C. Telugu Text Book For A. and C. Group. For Detailed Study Price Rs. 1-0-0.

—::—

**S. S. L. C. Public Examination 1922.**

English Non-detailed Text Books. Anounced in advance to be used for V Form, in the Year 1920—21.

(1) Parables from Nature by Margaret Gatty. 0-12-0.

(2) Settlers in Canada by Captain Marryat. 0-11-0.

**T. P. VENKAYYA,**
**Book-Seller etc.,**
*COCANADA.*



# కేసరి—రత్నత్రయము.

## లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగానుపోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికావాతము, కీళ్ళనొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీమర్మ వ్యాధులను కుదుర్చును. 24. ఔ రు. 5. 12 అవున్సుల బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-0.

## అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి ముఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవున్సులు రు. 0. 12అవున్సులు బుడ్డి రు 3-0-0. 6 అవున్సుల బుడ్డి రు 1-10-5.

## అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకొండ, మన్యసమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,
ఎగ్మోర్, మదరాసు.



# P. SUBBA ROY.

**Ayurvedic Pharmacy,**
*Sri Venkatesa Perumal koil Sannithy,*
TANJORE.

# పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,
శ్రీవెంకటేశ పెరుమాళ్ళ సన్నిధి, తంజాపూరు.

10. విరేచనమునకు మాత్రలు:—కడుపు నొప్పిగాని, వికారముగాని, ఆయాసముగాని లేక సుఖముగా విరేచనమగును. అజీర్ణం, పిత్తప్రకోపములు, సకలమైన వాయువులు, మలబద్ధము, అగ్నిమాంద్యము, వాతం, నడుము, చేతులు, కాళ్ళు మొదలగు అవయవముల నొప్పులు, సకలమయిన జ్వరములు మొదలయిన వ్యాధులను స్వస్థపరచును. సీసా 1 కి అణాలు 8, 1 టి మొదలు 6 సీసాలవరకు వి. పి. శెలవు అణాలు 7 ప్రత్యేకము.

11. జ్వర సంహారి:—బహుకాలముగా తీరని జ్వరములు చలిజ్వరం, పంతుజ్వరం, వాతజ్వరం, పిత్తజ్వరం, కఫజ్వరం, అస్థిజ్వరం, రొమ్మునొప్పి, నడుమునొప్పి, పక్కనొప్పులు, మోకాళ్ళనొప్పులు, వొళ్ళు తెలుపుపారియుండుట, మైకము, దాహము, రెండుదినములకు నాలుగుదినములకు వచ్చెడు పంతుజ్వరము మొదలగు సకలజ్వరములను బొత్తిగా మాన్పును. డబ్బి 1 కి వెల రూ 1, వి. పి. శెలవు అణాలు 7 ప్రత్యేకము.

12. రోమసంహారి:—ఈచూర్ణమును వెంట్రుకలు మొలచియుండెడు తావులందు చరిమినయెడల అతిశీఘ్రముగా వెంట్రుకలు తొలగిపోవును. మంటలు మొదలగు బాధలు లేవు. సీసా 1 కి వెల అణాలు 4, 1 టి మొదలు 6 సీసాలవరకు వి. పి. శెలవు అణాలు 7 ప్రత్యేకము.

### బొల్లికి మందు.

వైన వ్రాయవలసినది. ఒకవారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు, మెల్లగా పనిచేయును, అన్నితత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2-0-0. 1 మొదలు 3 సీసాల వరకు వి. పి. చార్జి 7 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధములయొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

వెల స్వల్పము! సీసా ౧-కి 0=8=0 అణాలు మాత్రమే!! గుణమధికము!!!

పంచభాషను చూచికొనిన మోసము కలుగదు.

## అమృతాంజనము.

అన్ని నొప్పులకు పరమౌషధము.

తలనొప్పుల మాన్పును, వాయువుపోట్లు బాపును, పార్శ్వపునొప్పుల బారదోలును, పోట్లను పోగొట్టును. ఇవి యవి యననేల సకలవిధమైన నొప్పులకు సంజీవినివంటిది. వనమూలికలచే హిందూదేశమందు తయారు చేయబడు మంచి మందు. దీనిని విదేశములలోని అనేకులు వాడుచున్నారు. గొప్పగొప్ప వారిచే వేలకువేలు యోగ్యతాపత్రములు పొందియున్నది. అన్ని దుకాణములలోను చిక్కగలదు. ఒకసారి పరీక్షించి చూడుడు.

## తామర తైలము.

తామర, తీట, ఏనుగగజ్జి, దురద, ఉంగరములవంటి చుట్లు, రసికారుట, వెంట్రుక లూడిపోవుట మొదలగు చర్మరోగములను నాశనము చేయగలదు. రాజారాణి బొమ్మను చూచికొనుట మంచిది. వెల ౦-౬-౦ లు మాత్రమే.

## మోహినీ తైలము.

స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది. ౪ తులములు నూనెగల సీసా ౧కి రూ ౦-౧౨-౦.

## దంతచూర్ణము.

పంటినొప్పులకు దివ్యౌషధము; సువాసన గలిగియుండును. సర్వసామాన్యముగ వాడుటకు తగియున్నది.
డబ్బి ౧కి వెల ౦-౨-౦; ౨ కి రూ ౧-౨-౦ లు.

### అమృతాంజనము డిపో,

౧౨౯, ఫ్రెరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదరాసు.


RAJAHMUNDRY 10 JAN. 21


శ్రీమాన్ వైద్యరత్న పండిత
డి. గోపాలాచార్లుగారు స్థాపించిన

## ఆయుర్వేదాశ్రమము.

55, ఆచారప్పన్ వీధి, జార్జిటవున్, మదరాసు.

ఇందు, మామూలురీతిగా మందులు విక్రయింపబడును.

ప్లేగు, కలరా, ఇన్‌ఫ్లుయెంజా మున్నగు వ్యాధులకును. తదితర వ్యాధులకును మందులు దొరకును.

వ్యాధివివరములను వ్రాసిన, మందులు నిర్ణయించి పంపబడును.

కోరువారికి క్యాటలాగు ఉచితము.

ఎన్. మాధవమీనన్ (ఆయుర్వేదాచార్య)

తంతి విలాసము } డి. దేశికాచార్యులు,
'పండిట్', మదరాసు.' } జాయింటు ప్రొప్రయిటర్లు.


## ధర్మసాధని.

ప్రకటన పద్ధతి.

| | 1 సం॥ | ½ సం॥ | ¼ సం॥ |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ ,, | ,, 40 | ,, 24 | ,, 16 |
| ¼ ,, | ,, 24 | ,, 16 | ,, 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానె చెల్లింపవలెను.


**Reg. No. M. 1094.**

**The Dhrma Sadhani, Cocanada.**

(Printed and Published by K. Hanumanta Rao, at the Dharma Sadhani Press, Cocanada.)


**V. P.** *Rs.* *As.* **To M. R. Ry.**




61, Jayanti Gaganna garu B. A., L. T.,
Head Master, V. H. School,
Rajahmundry.